## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# ధరణి లేకుంటే దగాకోరులే..



- పహాణీ, పటేళ్ల రాజ్యం మళ్లొస్తది
- భూ పంచాయితీలు మొదలవుతాయ్
- పైరవీకారులు, లంచావతారులు పుట్టుకొస్తారు
- కాంగ్రెస్‌ను నమ్మేది లేదంటున్న రైతులు

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భూ సంస్కరణలు చేపట్టడం గొప్ప సాహసమే అని చెప్పవచ్చు. భూసంస్కరణల వల్ల ప్రతి సర్వే నంబర్‌లోని భూమిని క్రమబద్ధీకరించడం జరిగింది. ఆధునీకరించిన భూమి రికార్డులతో ప్రభుత్వం ధరణి పోర్టల్ రూపకల్పన చేశారు. దీంతో వ్యవసాయ, వ్యవసాయేతర, ప్రభుత్వ భూముల వివరాలను పద్ధతిలో ఉన్నట్లు తెలుస్తుంది.రిజిస్ట్రేషన్ అనేది రెవెన్యూ సిబ్బందిపై ఆధారపడకుండ ధరణి పోర్టల్ ఆధారంగా నిబంధనల మేరకే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. పట్టా పాస్ పుస్తలకం లభిస్తుంది. దీంతో రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన భూలావాదేవీల ఖర్చు అందరికీ సమానంగా అవుతుంది. అవసరమైనప్పుడు రైతు భూమి వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. రైతుకు శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ధరణి పోర్టల్‌ను మార్చడం బాగుంది. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనిపిస్తుంది. రైతుకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు బాగున్నాయి.

**-పల్లా గోపాల్‌రెడ్డి, రైతు, వీపనగండ్ల, మండలం**

## కాంగ్రెస్‌వన్నీ పాతకాలపు విధానాలు



కాంగ్రెస్‌వన్నీ పాతకాలపు విధానాలు. పటేళ్లు, పట్వారీలు ఎట్లుండెనో వారి వేధింపులు ఇప్పటోళ్లకు తెల్వదు. ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరుమీద రాసేటోళ్లు. భూమి ఒక వద్ద సర్వేనంబర్ ఇంకో దగ్గర ఉండేవి. గ్రామాల్లో మాట వినని రైతుల భూముల వివరాలు తారుమారు చేసేటోళ్లు. వాటిని సరిచేయాలంటే వాళ్లు చెప్పినట్టు లంచాలు ఇవ్వాలి. లేకుండా కార్యాలయం చుట్టూ ఎన్నోసార్లు తిప్పించుకుంటారు. అరిగోస పెట్టేవారు. రైతులు చేసేది లేక ఆత్మహత్యలు, ఇతరత్రా చేష్టలకు పాల్పడేవారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ వల్ల ఆపరిస్థితి తప్పింది. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా కేసీఆర్ ప్రభుత్వం కొత్తగా ధరణి పోర్టర్ తీసుకొచ్చి నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు అయ్యేలా పనులు జరుగుతున్నవి. రైతుబంధు, రైతు బీమా పథకాలకు డబ్బులు పడేలా సులభతరం అయ్యాయి. ధరణిలో దళారులు లేరు..మధ్యవర్తులు లేరు. ఆన్‌లైన్ కావడంతో క్షణాల్లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్లు జరుగుతున్నాయి.

**-తలకంటి రవీందర్‌రెడ్డి, పాన్‌గల్ మండలం.**

## పైరవీకారులొస్తారు..



కేసీఆర్ సర్కారు ధరణి తీసుకరావడంతో ఎంతో మేలు జరిగింది. గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుండే. అక్కడ గంటల తరబడి వేచి ఉండటం జరిగేది. వీఆర్‌వోలు, పైరవీకారులను ఆశ్రయించాల్సి వస్తుండే. రిజిస్ట్రేషన్ ఒక చోట అమలు చేసుకోవడం మరో చోట జరిగేది. ధరణి రాకతో ఇబ్బందులు తీరాయి. మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో అన్ని ఒకే చోట జరుగుతున్నాయి. పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయ్యి, అమ్మిన వారి ఖాతాలోనుంచి కొన్న వారి ఖాతాలోకి భూమి మార్పిడి జరుగుతుంది. పైరవీకారుల ప్రమేయం లేకుండా నేరుగా కొత్త పాస్ పుస్తకం పోస్టులో ఇంటికి వస్తుంది. ధరణితో భూయజమాని ప్రమేయం లేకుండా ఒక్క సెంటు భూమి కూడ ఇతరులు పొందేందుకు వీలు కాదు. భూయజమాని వేలు ముద్రతోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుంది. ధరణితో భూములకు భద్రత లభించింది. ధరణి వచ్చాక భూతగాదాలు తగ్గాయి. వీఆర్‌వో వ్యవస్థ పోయి ధరణి రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. కేసీఆర్ సర్కారులో రైతులు ఆత్మ గౌరవంతో ఆనందంగా జీవిస్తున్నారు. మళ్లీ కేసీఆర్ సర్కారే రావాలి, ధరణి కొనసాగాలి

**.-జనుంపల్లి సుధాకర్‌రెడ్డి, మున్ననూర్, గోపాల్‌పేట మండలం**

## కుంట భూమికూడా తేడారాదు..



కంపూటర్ల ధరణిలో భూమి ఆన్‌లైన్ చేసినందుకు భద్రంగా ఉంది. ఒక్క గుంట కూడా తేడా రాలేదు. ఎప్పటికప్పుడు కంపూటర్ల ఎక్కించి పాలుభాగాలు పంచి ఇస్తే అందరికీ సరిగ్గా భూమి వచ్చింది. రైతుబంధు గిట్ల అందరికీ వస్తుంది. అదే పాత పద్ధతైతే రికార్డులల్ల పేర్లు మార్చనింకె ఎన్ని నెలలు తిరుగుతుంటిమో. లెక్కలు సరిగ్గా చేయకుండా ఒకరికి ఎక్కువ, ఒకరికి తక్కువ భూమి ఇచ్చి పట్వారీలు ఆడిందే ఆట ఆడుతుండ్రి. ఇప్పుడా పరిస్థితి లేకుండాపోయింది. ఆన్‌లైన్‌లో భూమి భద్రంగా ఉంటుంది. మనకి తెల్వకుండా ఏమీ చేయనింకె లేకుండా పోయింది. లేకపోతే ఎవరు చెబితె వాళ్లు ఇష్టమొచ్చినట్ల రికార్డులల్ల పేర్లుమార్చి ఊకె సతాయించి పైసలు తింటుండ్రి. పైరవీకార్లకు, పట్వారీకి, ఆఫీసర్లకు ఎన్ని పైసలిచ్చినా పట్టా బుక్కు రాకుండె. ఇప్పుడు ఒక వేలిముద్ర పెడితె చాలు గంటలోపే మన పేరుమీద భూమి మారిపోతుంది. ఇంటికాడికి పట్టా పుస్తకం వస్తుంది. అప్పట్ల ఆ పాసు పుస్తకం ఇయ్యనింకె కూడా లచం ఇయాల్సి ఉంటుండె. సీఎం కేసీఆర్ పుణ్యంతో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంట్‌తో మంచిగుంటున్నం. కరెక్ట్ టైమ్‌కు పెట్టుబడి సాయం పడుతుంది. ధరణి గిట్ల తీసేస్తే మళ్ల పటేల్, పట్వారీల దోపిడీ వ్యవస్థ వచ్చి పడ్తది. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిల కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ముతో భూములు కొనుక్కున్నోళ్లు ఆగమైపోతారు. వయస్సయిపోయి ఎవుసం చేయలేని వాళ్లు భూమిని కౌలుకు ఇస్తారు. కౌలుదార్ల పేరిట రికార్డులకి ఎక్కిస్తే ఆ భూమికి ఓనర్ ఎవ్వరైతరు. కాంగ్రెసోళ్ల మాటలు వింటే అస్సలు రైతులకు రైతుబంధు తీసేసి కౌలు రైతులకు పైసలిస్తరు. రైతులు, కౌలురైతులు ఎప్పుడు కొట్లాడుకుంటా ఆఫీసుల చుట్టూ పంచాయితీలకు తిరగాల్సి ఉంటది. అప్పట్ల ఐదేండ్లకోసారి కూడా రికార్డులు చూసుకునేటోళ్లం కాదు. ఇప్పుడు ఎప్పుడు పడితే అప్పుడు మీసేవకు పోయి భూమికి సంబంధించిన మొత్తం వివరం తెల్సుకోవచ్చు. ధరణితో ఎలాంటి సమస్యల్లేవు. కబ్జా కాలం కూడా లేదు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో తీసుకొచ్చిన ధరణి రైతుల పాలిట వరం. రైతులందరూ ఆలోచించి ఈసారి కూడా కేసీఆర్ సార్‌నే గెలిపియ్యాలె. అప్పుడే రైతులు బాగుంటారు.

**- గోవిందు, మోట్లంపల్లి, ఆత్మకూరు**

## రైతు పరిస్థితి ఆగమైతది



ధరణి రద్దు చేస్తే రైతు పరిస్థితి మునటి లా ఆగమైతది. కాంగ్రెస్ పాలన అంటేనే భయమేస్తున్నది. పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తే, చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బంది లు పడతారు. గతంలో పహాణి కావాలంటే లంచం ఇవ్వనిదే అధికారులు వివరాలు ఇచ్చేవాళ్లు కారు. భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత దాని అమలు కోసం వీఆర్‌వోల చుట్టూ రోజుల తరబడి తిరిగేవాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు రిజిస్ట్రేషన్ రోజే అమలు పూర్తై వారం రోజుల్లో పట్టాదారు పాసు పుస్తకం పోస్టు ద్వారా నేరుగా ఇంటికే చేరుతున్నది. నేడు గుంట పొలం ఉన్న రైతుకూడా ధరణి రావడంతో ధైర్యంగా ఉన్నాడు. కాంగ్రెస్ నాయకుల్లారా తస్మాత్ జాగ్రత్త రైతుల జీవితాలతో ఆడుకోవద్దు. మమ్మల్ని ఆగం చేయాలని చూస్తే మీరే ఆగమై పోతరు గుర్తించుకోండి. తప్పిదారి ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతుల బతుకులు కుక్కలు చింపిన ఇస్తరిలా తయారైతది. ఇదిమాత్రం పచ్చినిజం రైతన్నలు ఓటు వేసే ముందు విజ్ఞతతో ఆలోచించాలి. రైతును రాజును చేయాలన్న ఆలోచనతో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుందమా లేక రైతు నాశనాన్ని కోరుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటేద్దమా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

**-అచ్యుతారెడ్డి, రైతు, కొన్నూరు , మదనాపురం మండలం**

## రైతులకు మేలు చేసింద్రు



గత పాలకుల నిర్లక్ష్యంతో దళారులు, గ్రామ నాయకులతో మా భూములు ఎప్పుడు ఎవరు లాక్కుంటారోనని కొట్టుమిట్టాడుకునేవారం. కేసీఆర్ మా కష్టాలు తెలిసి నాయకుడు, రెవెన్యూ వ్యవస్థ అంటేనే అవినీతిగా ఉండేది. ఆ వ్యవస్థను ప్రక్షాళన చేసి రైతులకు మేలు చేసింద్రు. ధరణి వ్యవస్థ లేకుండా దళారులు, వీఆర్‌వోలు భూములను ఆగమాగం చేసేవారు. ధరణి వల్ల ఎంతో సునాయసంగా వెళ్లి భూమి సంబంధించిన పనులను కార్యాలయానికి వెళ్లి చేసుకుంటున్నాం. పొద్దున లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు దళారులు, వీఆర్‌వోలు ప్రజలను మోసం చేసేవారు. దళారులు రాజ్యం పోయి నేడు ధరణి రాజ్యం వచ్చింది. ఈ ధరణితోనే మా భూములకు భూహక్కుదారులుగా ఉన్నాం. గుండెమీద చేయి వేసుకొని హాయిగా నిద్రపోతున్నాం. మాయమాటలు చెప్పి తెల్ల కాగితాల మీద సంతకాలు చేసుకునే రోజులు పోయి వేలిముద్ర వేస్తేనే మా భూములు పోతాయనే విషయాన్ని కేసీఆర్ తెలుసుకొని ధరణి వ్యవస్థను తీసుకొచ్చారు. మేమంతా ఆయనకు అండగా ఉంటా. కారు గుర్తుకు ఓటువేసి మా నాయకుడిని గెలిపించుకుంటాం.

**-బాలకిష్టయ్య, రైతు, పర్వతాపూర్, ఖిల్లాఘణపురం మండలం**